వందశాతం పన్నులు వసూలు చేయాలి

- అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్

కార్పొరేషన్, ఫిబ్రవరి 2: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్య, గృహ, మంచి నీటి పన్నులు వందశాతం వసూలు చేయాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో వాణిజ్య, గృహ, మంచి నీటి పన్నుల వసూళ్లపై మున్సిపల్ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ, జిల్లాలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు పన్నుల చెల్లింపులో నిర్లక్ష్యం చేసే వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరి నాటికి 80 శాతం, మార్చి చివరి నాటికి 100 శాతం పన్నుల వసూళ్లు జరగాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పన్నుల వసూళ్ల కోసం వార్డుల వారీగా బృందాలను ఏర్పాటు చేయాలని, శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఏరియా వారీగా విధులు కేటాయించాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ స్వరూపా రాణి , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ పెంచాలి

విద్యానగర్, ఫిబ్రవరి 2: నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లోఅఖిల భారత ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ 95వ జాతీయ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు వంగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడప కోటేశ్‌కుమార్ మాట్లాడుతూ, పెన్షన్ రూ.7500కు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సంఘం సభ్యులు లక్ష్మి కరవది, రాంరెడ్డి, నారాయణరెడ్డి, మాధవరెడ్డి, తిరుమల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన జడ్జి

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి2: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, మండల న్యాయ సేవా కమిటీ ఇన్‌చార్జి చైర్మన్, హుజూరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ శుక్రవారం హుజూరాబాద్ సబ్ జైలును సందర్శించారు. జైలులోని ఖైదీల యోగక్షేమాలు, భోజనం వసతి, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి నాణ్యమైన భోజనం అందించాలని జైలు సిబ్బందిని ఆదేశించారు. క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జీవితాలను పాడు చేసుకోవద్దని ఖైదీలకు సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు

జమ్మికుంట/ ఇల్లందకుంట/ హుజూరాబాద్ రూరల్/ తిమ్మాపూర్/ మానకొండూర్/ రూరల్/ చిగురుమామిడి/ శంకరపట్నం/ కొత్తపల్లి, గంగాధర, జనవరి 2: ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. శుక్రవారం ప్రత్యేకాధికారులు అదనపు బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజూరాబాద్, తిమ్మాపూర్, మానకొండూర్, చిగురుమామిడి, శంకరపట్నం, గంగాధర, కొత్తపల్లి మండలాల్లో బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులకు తాజామాజీ సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గుండెల్లి రాజేష్, S/o. మల్లేశం, R/o. కరీంనగర్ గారు శ్రీమతి షేక్ గౌసియాబేగం W/o. వలీజలాల్, R/o. కోతిరాంపూర్, కరీంనగర్ గారి నుండి కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో సర్వే నెం. 758, విస్తీర్ణం 121 చ.గ.లలో నిర్మితమైన గృహము నెం. 8-6-217/A గల దానిని కొనుగోలు చేయుటకు లోన్ నిమిత్తము నా క్లయింటు SHUBHAM HOUSING DEVELOPMEN FINANCE COMPANY LTD, కరీంనగర్ గారిని సంప్రదించినారు. లోగడ శ్రీమతి గౌసియా బేగం గారు ఇట్టి ఇంటి ప్లాటును జక్కుల పర్శురాములు S/o. కొమురయ్య, R/o. కరీంనగర్ గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 12516/2007 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ రిజిస్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నెం. 3886/2001 పోయినదని గౌసియాబేగం గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజుపై గాని లేదా పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో శుభం హౌజింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపనీ లి|| కరీంనగర్ బ్రాంచ్ గారు ప్రోసీడు కాగలరు.
ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్,** అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, PINGILI MAMATHA, W/o. Guduru Veera Ramakrishna Rao, R/o. 1-17, Gadi Mahel, Manakondur, Karimnagar, TS. Changed My Name as GUDURU MAMATHA, W/o. Guduru Veera Ramakrishna Rao.
NT-311518

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మీ సేవలు అభినందనీయం

- మాజీ పంచాయతీ పాలకవర్గాలకు సన్మానంలో వక్తలు


గంగాధర: కొండాయపల్లిలో మాజీ పాలకవర్గాన్ని సన్మానించిన ప్రజాప్రతినిధులు

వీణవంక/ తిమ్మాపూర్ రూరల్/ చిగురుమామిడి/ గన్నేరువరం/ సైదాపూర్/ గంగాధర, ఫిబ్రవరి 2: ఐదేండ్లు ప్రజలకు సేవలందించి పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచులను శుక్రవారం ఆయా పంచాయతీల్లో ఘనంగా సన్మానించారు. వీణవంక మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, ఉపసర్పంచ్ భానుచందర్, వార్డు సభ్యులను పంచాయతీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, ఎంపీడీవో కే శ్రీనివాస్ సత్కరించి, వారి సేవలను కొనియాడారు. అనంతరం మాజీ పాలకవర్గం పంచాయతీ కార్మికులతోపాటు కార్యదర్శి రవూఫ్, సిబ్బందిని సన్మానించింది. కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ హఖీమొద్దీన్, కో ఆప్షన్‌మెంబర్ ప్రహ్లాదరావు తదితరులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం రామ హనుమాన్‌నగర్ మాజీ సర్పంచ్ యాదగిరి వెంకటేశ్వరరావును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ నాయకుడు వడ్డె రాజిరెడ్డి, ప్రత్యేకాధికారి కార్తీక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే చిగురుమామిడి మండలం ముదిమాణిక్యంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బోయిని రమేశ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జక్కుల రవి, మాజీ వార్డు సభ్యులను సన్మానించారు. గన్నేరువరం మండలం పారువెల్ల మాజీ సర్పంచ్ తీగల మోహన్ రెడ్డి దంపతులను, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు సత్కరించారు. ప్రత్యేకాధికారి కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి నాయకులు చంద్రారెడ్డి, పీచు మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, బోడ ప్రతాపరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలంలోని అన్ని గ్రామాల తాజా మాజీ సర్పంచులను ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి ఘనంగా సన్మానించారు. గంగాధర మండలం కొండాయపల్లి తాజా మాజీ సర్పంచ్ ఆముదాల వెంకటమ్మ, వార్డు సభ్యులను ర్యాలపల్లి ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి శాలువాలతో సత్కరించారు.

సైదాపూర్: సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి

తిమ్మాపూర్ రూరల్: రామ హనుమాన్‌నగర్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావును సన్మానించిన గ్రామస్తులు

కార్మిక శాఖ కమిషనర్‌కు వినతి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 2: దేశవ్యాప్తంగా ఈనెల 15న చేపట్టే సమ్మెలో భవన నిర్మాణ రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని జిల్లా లేబర్ కమిషనర్‌కు ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ సంఘం జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్, నాయకులు ఉన్నారు.

కొనసాగుతున్న ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

రాంనగర్, ఫిబ్రవరి 2: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ కొనసాగుతున్నది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేశ్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలల బస్సులు, వ్యాన్లు, ఆటోలను తనిఖీ చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవర్లపై గతంలో ఏమైనా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులు ఉన్నాయా, వాహనాల పత్రాలు, ఫిట్ నెస్ సర్టిఫికెట్లు, ఇన్సూరెన్స్ పేపర్లు పరిశీలించారు. బ్రీత్ అనలైజర్‌తో డ్రైవర్లను పరీక్షించారు. 52 వాహనాలను తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 18 వాహనాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఇషాక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో బ్రీత్ అనలైజర్‌తో వాహనదారుడిని పరీక్షిస్తున్న పోలీసులు

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 2: పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో మసీదు వద్ద శుక్రవారం టౌన్ సీఐ రమేశ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుకొని సీజ్ చేశారు. అలాగే ఐదుగురు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాలయాల్లో స్నేహిత కార్యక్రమం

జమ్మికుంట/ హుజూరాబాద్ టౌన్/ మానకొండూర్ రూరల్/గంగాధర/చిగురుమామిడి/ శంకరపట్నం, ఫిబ్రవరి 2: 'స్నేహిత' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ విద్యాలయాల్లో శుక్రవారం విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేకాధికారి కే సుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి లలితాదేవి హాజరయ్యారు. 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్' అంశంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు 'గుడ్ ఫుడ్స్-హ్యాబిట్స్'పై, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరీష న్యూట్రిషన్స్ గురించి వివరించారు. ఇక్కడ ఏఈవో లక్ష్మణ్, సిబ్బంది ఉన్నారు. హుజూరాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల (బాలికలు)లో నిర్వహించిన స్నేహిత కార్యక్రమంలో చెల్పూర్, హుజూరాబాద్ వైద్యులు మధుకర్, జరీనా, హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుమల, ఆర్‌పీ శ్రీదేవి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ వర్కర్ ఎం రమేశ్, పాఠశాల హెచ్ఎం బీ తిరుమల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం పచ్చునూర్, వెల్ది జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అరుణ ఆధ్వర్యంలో 'స్నేహిత' కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వసుంధర, డాక్టర్ గోపాల్, ఇన్‌చార్జి హెచ్ఎం పోరెడ్డి దామోదర్ రెడ్డి, స్వప్న, ప్రియాంక, ఏఎస్ఐ భాస్కరాచారి, ఏఎన్ఎం సుమతి తదితరులు పాల్గొన్నారు. గంగాధరలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీలత, ఏవో రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, డాక్టర్ సురేశ్, ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ రాజేశ్, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌రావు, ఉపాధ్యాయుడు రాజమౌళి, కౌన్సిలర్ పద్మావతి, ఉపవైద్యాధికారి లక్ష్మీప్రసన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజశ్రీ, ఇందిర, ఏఎన్ఎం స్వరూప, సీఏ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలం ఎరడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సేఫ్ టచ్, ఆత్మరక్షణ, విద్య ప్రాముఖ్యత, సోషల్ మీడియా తదితర అంశాలపై వైద్యాధికారి సురేశ్, డీడబ్ల్యూవో శైలజ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం భూంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జమ్మికుంట: విద్యార్థినులకు స్నేహిత కార్డులను అందిస్తున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

గంగాధర, ఫిబ్రవరి 2: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి, భవిష్యత్‌లో ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సూచించారు. మండలంలోని కస్తూర్బాలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జీసీడీవో కృపారాణి, ప్రిన్సిపాల్ పూర్ణిమగౌతమి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, ఫిబ్రవరి 2: నగరంలో కొత్తగా 33/11కేవీ లైన్, 11కేవీ కమాన్, 11కేవీ వెంకటసాయి ఫీడర్లలో తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున పద్మశాలీ వీధి, లక్ష్మీనగర్, వీఎస్ఎల్ కాంప్లెక్స్, వాసవీకాలనీ, ఓల్డ్ బజార్, కమాన్ నుంచి హౌసింగ్‌బోర్డుకాలనీ రోడ్డు, రాఘవేంద్రనగర్, వందన అపార్ట్‌మెంట్, స్కాలర్స్ స్కూల్, గాయత్రీనగర్, షాషా మహల్, మధు గార్డెన్ ఏరియా, పోచమ్మవాడ, కోతిరాంపూర్ ప్రాంతాలకు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-1 ఏడీఈ ఎన్ నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వావిలాలపల్లె, జెండా గద్దె, అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ ఏరియాకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే, రాంనగర్, మంకమ్మతోట, మార్కండేయనగర్, ప్రగతినగర్, సప్తగిరికాలనీ, శివనగర్, రాజీవ్‌పార్క్, హస్నాపూర్‌కాలనీ, బతుకమ్మకాలనీ, టెలిఫోన్ క్వార్టర్స్, సప్తగిరికాలనీ బైపాస్ రోడ్డు ప్రాంతాలకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ తెలిపారు.

మానకొండూర్/గన్నేరువరం/తిమ్మాపూర్‌రూరల్, ఫిబ్రవరి 2: మానకొండూర్ సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ పోచంపల్లి ఫీడర్, లింగాపూర్ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు చేపడుతున్నందున వీటి పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఫసీ అహ్మద్ తెలిపారు. గన్నేరువరం మండలం ఖాసీంపేట, పారువెల్ల, చొక్కారావుపల్లె, చాకలివానిపల్లి, మైలారం, సాంబయ్యపల్లి గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని మన్నెంపల్లి, మల్లాపూర్, పొరండ్ల గ్రామాలకు ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి ఇండో-నేపాల్ కరాటే టోర్నమెంట్

కొత్తపల్లి, ఫిబ్రవరి 2: కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు ఇండో-నేపాల్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు జరుగనున్నాయని నిర్వాహకులు సురభి వేణుగోపాల్, సురభి అన్వేష్ తెలిపారు. కాగా, శుక్రవారం పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని డీవైఎస్‌వో కీర్తి రాజవీరు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెటా కార్యదర్శి ఎండీ యూనిష్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు సబ్ జూనియర్ అథ్లెటిక్ ఎంపిక పోటీలు

కొత్తపల్లి, ఫిబ్రవరి 2: జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4న జిల్లా స్థాయి అథ్లెటిక్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడిని గెలిపించుకోవాలి

రామడుగు (చొప్పదండి), ఫిబ్రవరి 2: ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్ ఎంపీగా గెలిపించుకోవాలని బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరీ మోహన్ పిలుపునిచ్చారు. రామడుగు మండలం వెదిర గ్రామంలోని పౌలోమి బీఈడీ కళాశాలలో మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ముద్రించిన ఓటరు అవగాహన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయాల్లోకి యువత రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల అధ్యక్షుడు విక్రమ్ రాజ్‌పాల్, సంతోష్, నితీన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్, ఫిబ్రవరి 2: ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తే విద్యావంతుడికి ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్వీ నాయకుడు జక్కుల నాగరాజు పేర్కొన్నారు. నగరంలోని కిమ్స్ కళాశాలలో గురువారం ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు గవ్వ వంశీధర్‌రెడ్డి, బండ వేణు, సాయి ప్రదీప్, శ్రావణ్, తరుణ్, యశ్వంత్, ఓంకార్, స్వామి, పరశురాం, సందీప్, వేణు తదితరులు పాల్గొన్నారు.

10న నవోదయ ప్రవేశ పరీక్ష

చొప్పదండి, ఫిబ్రవరి 2: చొప్పదండిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతిలో పరిమిత సీట్ల భర్తీకి ఈ నెల 10న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మంగతాయారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతిలో ప్రవేశ పరీక్షకు 1745 మంది, 11వ తరగతిలో ప్రవేశానికి 1144 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. కాగా, కరీంనగర్‌లో 11 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు వెబ్‌సైట్ www.Navodaya.gov.in నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నంబర్ 94903 95216 సంప్రదించాలని సూచించారు.

ఘనంగా ఈజీఎస్ ఆవిర్భావ సంబురాలు

కరీంనగర్ రూరల్: కేక్ కట్ చేస్తున్న అదనపు కలెక్టర్ తదితరులు

చిగురుమామిడి/సైదాపూర్/ శంకరపట్నం/కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 2: వివిధ గ్రామాల్లో ఈజీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పని ప్రదేశాల్లో కూలీలు, సిబ్బంది సంబురాలు జరుపుకొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్‌లో 100 రోజుల పని దినాలు పూర్తయిన కూలీలను అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్డీవో శ్రీలత సన్మానించారు. అనంతరం కూలీలతో కలిసి కేక్ కట్ చేశారు. ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ప్రత్యేకాధికారి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రుద్ర రాములు, ఏపీవో శోభారాణి పాల్గొన్నారు. చిగురుమామిడిలో ఎంపీడీవో నర్సయ్య కూలీలతో కేక్ కట్ చేయించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, టీఏ అంజలి, వెంకటేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్ పాల్గొన్నారు. సైదాపూర్ మండలం వెన్నంపల్లిలో ఉపాధి కూలీలకు స్వీట్లు పంచారు. 100 రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న కూలీలను కార్యదర్శి నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించారు. శంకరపట్నం మండలం మొలంగూర్‌లో తహసీల్దార్ అనుపమారావు కూలీలతో కలిసి కేక్ కట్ చేశారు. పంచాయతీ కార్యదర్శి మమత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

వీణవంక, ఫిబ్రవరి 2: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్స్, రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేశ్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, శ్రీకాంత్, విజయ్, భాను, చందర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన డీటీఎఫ్ నాయకులు

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అఖిల భారత విద్యా హక్కు ఫోరం ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాలో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు శుక్రవారం బయలుదేరి వెళ్లారు. ఇందులో డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యుల రాజిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఎం రఘుశంకర్‌రెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆవాల నరహరి, జిల్లా ప్రధాన కార్యదర్శి టీ తిరుపతి, జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, రాంకిరణ్, రామ్మోహన్, సుదర్శన్‌రెడ్డి తదితరులున్నారు.

రెండో విడుత 'దళిత బంధు' విడుదల చేయాలి

ఇల్లందకుంట, ఫిబ్రవరి 2: ప్రభుత్వం రెండో విడుత దళిత బంధు డబ్బులను విడుదల చేయాలని మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ లబ్ధిదారులు తిరుపతి, రాజేశ్, విజయ, రాకేశ్‌తో పాటు తదితరులున్నారు.

'వీణాధరి'లో ఆశీర్వాద కార్యక్రమం

చొప్పదండి, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్థానిక జ్ఞాన సరస్వతీ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్, మధుసూదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మ